అప్పులబాధతో దంపతుల ఆత్మహత్య

దిలావర్‌పూర్, జనవరి 17 : అప్పుల బాధతో దంపతులు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం కాల్వ ప్రాంతంలో జరిగింది. దిలావర్‌పూర్ ఎస్ఐ సందీప్ వివరాల ప్రకారం.. సారంగాపూర్ మండలం చించోలి (బీ)కి చెందిన కొరిపెల్లి భాస్కర్‌రెడ్డి (60), అనసూయ (52) దంపతులకు ఇద్దరు కుమారులు.18 నెలల క్రితం భాస్కర్‌రెడ్డి ఆర్టీసీ కండక్టర్‌గా ఉద్యోగ విరమణ పొందాడు. కొన్ని రోజుల క్రితం నూతన గృహం నిర్మించాడు. దీంతో అప్పులు పెరిగిపోయాయి. గురువారం దవాఖానకు వెళ్తున్నామని కుటుంబసభ్యులకు చెప్పి దంపతులిద్దరూ ఇంటినుంచి వెళ్లారు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు శుక్రవారం సారంగాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. పోలీసులకు భాస్కర్‌రెడ్డి సెల్‌ఫోన్ లొకేషన్ కాల్వ అటవీ ప్రాంతంలో చూపించింది. వారు అక్కడికి వెళ్లి పరిశీలించగా దంపతులిద్దరూ చెట్టుకు ఉరి వేసుకుని కనిపించారు.

శుక్రవారం గజ్వేల్‌లోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్న ట్రిపుల్‌ఆర్ బాధితులు

ట్రిపుల్‌ఆర్ బాధితుల ధర్నా

అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ • లేదంటే మూడు రెట్ల పరిహారం ఇవ్వాలంటూ గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన

గజ్వేల్, జనవరి 17: రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇచ్చి మాట తప్పారంటూ గజ్వేల్ డివిజన్‌లోని ఆయా గ్రామాలకు చెందిన ట్రిపుల్ ఆర్ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు గజ్వేల్‌కు వచ్చి ఆర్డీవో చంద్రకళను కలిశారు. పరిహారంపై ఎలాంటి స్పష్టత ఇవ్వడం లేదంటూ వారు బయటకు వచ్చి కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన రైతులు బీ కిష్టయ్య, రవికంటి శ్రీను, బక్రొద్దీన్, భాస్కర్ మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా మాట తప్పినట్టు వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. చావడానికైనా సిద్ధమే కానీ సాగు భూములు మాత్రం ట్రిపుల్‌ఆర్‌కు ఇవ్వబోమని స్పష్టంచేశారు. రాత్రి వేళల్లో 60 నుంచి 70 మంది అధికారులు పోలీసులతో తిరుగుతూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు మండిపడ్డారు. గజ్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని పీర్లపల్లి నుంచి బేగంపేట వరకు ఎకరాకు రూ.2 కోట్లు పలుకుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం ఎకరాకు మూడింతల పరిహారం, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్‌ఆర్‌ను 60 కిలోమీటర్ల వరకైనా పొడిగించి అలైన్‌మెంట్ మార్చాలని లేదా సంగారెడ్డి నుంచి భువనగిరి మీదుగా చిట్యాల వరకు ఉన్న జాతీయ రోడ్డు మార్గంలోనే ట్రిపుల్‌ఆర్ వేయాలని సూచించారు.

క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

కూసుమంచి, జనవరి 17: ఖమ్మం జిల్లా కూసుమంచికి చెందిన తవసి విజయ్ (25) సంక్రాంతి సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నీలో ఆడుతుండగా ఛాతీలో నొప్పిరాడంతో కిందపడిపోయాడు. వెంటనే స్నేహితులు దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే అతడు మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు.

SBI

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబై
ఫోన్: 022-22820427

అప్లై చేయడానికి QR స్కాన్ చేయండి

రెగ్యులర్ ప్రాతిపదికన స్పెషలిస్టు అధికారుల నియామకం

భారతీయ స్టేట్ బ్యాంకు రెగ్యులర్ ప్రాతిపదికన క్రింద పేర్కొనిన స్పెషలిస్టు ఉద్యోగాల కొరకు భారత పౌరుల నుండి దరఖాస్తులు కోరుచున్నది:

క్రమ సంఖ్య	పోస్ట్ పేరు	ఖాళీ	గ్రేడ్
ప్రకటన నం. CRPD/SCO/2024-25/21			
1	డిప్యూటీ మేనేజర్ (ఆర్కైవిస్ట్)	1	ఎంఎంజిఎస్ II
ప్రకటన నం. CRPD/SCO/2024-25/26			
1	ట్రేడ్ ఫైనాన్స్ ఆఫీసర్	150	ఎంఎంజిఎస్ II

అర్హతా ప్రమాణాలు (వయస్సు, అనుభవం, ఉద్యోగ ప్రొఫైల్ మొదలైనవి), చెల్లించవలసిన ఫీజు మరియు ఇతర వివరాల కోసం బ్యాంక్ వెబ్‌సైట్ https://bank.sbi/web/careers/current-openings లో లాగ్‌ఆన్ అయ్యి, ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి ఆన్‌లైన్ ఫీజు లింక్ ద్వారా దరఖాస్తు ఫీజును చెల్లించండి. దరఖాస్తు మరియు ఫీజు చెల్లింపు వివరాలతో పాటు అర్హతలని నిర్ధారించు కొనుటకు మరియు పూర్తి వివరాల కొరకు ప్రకటనను చూడండి. ఏవైనా సందేహాలు ఉన్నచో, దయచేసి మాకు – "CONTACT US" —> "Post Your Query" లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ (https://bank.sbi/web/careers/post-your-query)లో లభించును.

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 03.01.2025 నుండి 23.01.2025 వరకు.

స్థలం: ముంబై
తేదీ: 03.01.2025
మహానిర్వహణాధికారి (ఆర్‌పి & పీఎం)

నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

హామీల అమలు చేతకాకపోతే దిగిపో

- సీఎం రేవంత్‌రెడ్డికి రైతుల అల్టిమేటం
- లేదంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరిక
- కల్వకుర్తిలో రైతుల నిరసన ర్యాలీ

కల్వకుర్తి, జనవరి 17 : 'ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి.. లేదా సీఎం పదవి నుంచి రేవంత్‌రెడ్డి దిగిపోవాలి' అంటూ రైతులు పెద్ద ఎత్తున నినదించారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ రుణమాఫీ సాధన సమితి కార్యాచరణలో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు సమావేశమయ్యారు. మార్కెట్ యార్డు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కర్షకులను నమ్మించి మోసం చేసిందని రేవంత్ సర్కారుపై దుమ్మెత్తిపోశారు. ఎన్నికల సమయంలో పువ్వుల్లో పెట్టుకొని చూసుకుంటామని చెప్పారని, రూ.2 లక్షల రుణమాఫీ.. రైతుభరోసా రూ.15 వేలు ఇస్తామని డిక్లరేషన్‌లో పెట్టి.. అధికారంలోకి రాగానే రైతుల నోట్లో మట్టి కొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభించేందుకు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి రాగా.. ఆయన్ను చూసిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.

సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
(భారత ప్రభుత్వ సంస్థ, విద్యుత్ మంత్రిత్వ శాఖ)
పోస్ట్ బాక్స్ నెం.8066, ప్రొఫెసర్ సర్ సి.వి.రామన్ రోడ్, సదాశివనగర్ పోస్ట్ ఆఫీస్, బెంగళూరు-560080

ప్రకటన నెం.CPRI/11/2024

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన దిగువ తెలిపిన ఉద్యోగాలను భర్తీ చేయుటకు CPRI దరఖాస్తులు కోరుతోంది:

ఉద్యోగం పేరు	ఉద్యోగాల సంఖ్య	7th CPC పే మ్యాట్రిక్స్‌లో పే లెవల్	వయోపరిమితి
ఇంజినీరింగ్ ఆఫీసర్ Gr.3	6	లెవల్-11 (రూ.67,700 – 2,08,700)	40 సంవత్సరాలు

ఆసక్తి గల అభ్యర్థులు అర్హత ప్రమాణాలు, విద్యార్హతలు, రిజర్వేషన్, అనుభవం, దరఖాస్తు నమూనా, ముఖ్యమైన సూచనలు మొదలగు వాటి గురించిన తదుపరి వివరాల కొరకు వివరమైన ప్రకటన నిమిత్తం CPRI వెబ్‌సైట్ https://cpri.res.in కెరీర్ పేజ్‌ను చూడండి.

CBC 34104/12/0012/2425
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్

రుణమాఫీ కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

నెలాఖరులోగా స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తాం: రైతుల హెచ్చరిక

కుమ్రంభీం ఆసిఫాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): 2 లక్షలోపు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట రైతులు ధర్నా చేపట్టారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. ఆదివాసీ జిల్లాల్లో రుణమాఫీ సక్రమంగా అమలు కాలేదని, ఇందుకు కారణమైన వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. ఈనెల 31లోగా రుణ మాఫీ చేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆదివాసీ బిడ్డ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క చొరవ తీసుకొని రైతులందరికీ వెంటనే రుణమాఫీ అయ్యేలా చూడాలని కోరారు. ఈ ఆందోళనలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొరెంగ మాలశ్రీ, జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి మాడవి గణపతి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సీపీఎం జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, టీఏజీఎస్ నాయకులు మరప హన్మంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న రైతులు

ఎకరాకు రెండు కోట్లివ్వాలి

- భూములు కోల్పోతున్న బేగరికంచె రైతుల డిమాండ్

కందుకూరు, జనవరి 17: రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలో ఫోర్త్ సిటీ రోడ్డు కోసం భూములు కోల్పోతున్న రైతులు ఎకరానికి రూ.2 కోట్లు, ఇంటిస్థలంతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బేగరికంచెలో రెవెన్యూ అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు గోపాల్ మాట్లాడుతూ.. 2023 చట్టం ప్రకారం ఎకరాకు ప్రభుత్వం రూ.45 లక్షలు చెల్లిస్తుందని చెప్పారు. ప్రభుత్వ ధరకు తమ భూములను ఇవ్వబోమని, కనీసం ఎకరాకు రూ. 2 కోట్లు ఇవ్వాలని రైతులు ముకుమ్మడిగా డిమాండ్ చేశారు. తమకున్న ఎకరం, రెండెకరాల భూమిని ఇచ్చి ఎలా బతకాలని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు తెలియకుండా సర్వే నిర్వహించారని వాపోయారు. గ్రామ సభలను నిర్వహించడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.

గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

రైతు ఆత్మహత్య

దిగుబడులు రాక.. అప్పుల భారంతో ఖమ్మం జిల్లాలో అన్నదాత మృతి

కూసుమంచి, జనవరి 17: సాగు కలిసి రాక.. అప్పులు తీర్చలేక ఖమ్మం జిల్లాలో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. కూసుమంచి మండలం లోక్యాతండాకు చెందిన వడ్డియా నవీన్‌కుమార్ (33) తనకున్న అర ఎకరం పొలాన్ని సాగు చేసుకుంటున్నాడు. చుట్టుపక్కల మామిడి తోటల్లో మొక్కలు అంటుగట్టే పనికి వెళ్తుంటాడు. ఈ క్రమంలో అతడు కొన్ని అప్పులు చేశాడు. వాటిని తిరిగి చెల్లించాలని ఒత్తిడి పెరిగింది. అప్పులు ఇచ్చిన వారికి సమాధానం చెప్పలేక మనస్తాపానికి గురయ్యాడు. పని కోసమని చెప్పి 10 రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లాడు. నవీన్‌కుమార్ ఇంటికి తిరిగి రాకపోగా.. గురువారం నుంచి అతడి మొబైల్ ఫోన్ స్విచ్‌ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు వెతకడం మొదలుపెట్టారు. లోక్యాతండా – కూసుమంచి మార్గంలో అతడి వ్యవసాయ భూమిలోనే చెట్టుకు వేలాడుతూ విగత జీవిగా కన్పించాడు. నవీన్ భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

భారత ప్రభుత్వం
వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ
వ్యవసాయ పరిశోధన మరియు విద్యా శాఖ
సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ & ఎడ్యుకేషన్ (DARE)-కమ్- డైరెక్టర్ జనరల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ICAR)
ఉద్యోగం నిమిత్తం దరఖాస్తులు/ నామినేషన్లు కోరబడుచున్నవి:

ఉద్యోగ వివరణ:
వ్యవసాయ పరిశోధన మరియు విద్య శాఖ సెక్రటరీ హోదాలో ఆమె/అతను వ్యవసాయ పరిశోధన మరియు విద్యకు సంబంధించిన అన్ని పాలసీ విషయాల్లో ప్రభుత్వానికి సలహా ఇచ్చే ప్రధాన అధికారి. ICAR డైరెక్టర్ జనరల్‌గా ఆమె/అతని హోదాలో అధికారం ఉన్నవారు జంతు శాస్త్రాలు మరియు మత్స్య పరిశ్రమలతో సహా వ్యవసాయంలో పరిశోధన మరియు విద్యను నిర్వహించడం మరియు సమన్వయం చేయడం కొరకు అపెక్స్ నేషనల్ ఆర్గనైజేషన్‌కు నాయకత్వం వహిస్తారు. సదరు ICAR దేశమంతటా 100 కంటే ఎక్కువ ఇన్‌స్టిట్యూట్లను కలిగి ఉంది. అంతేకాకుండా, ఆమె/అతను రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా వ్యవసాయంలో ఉన్నత విద్య మరియు పరిశోధనలను మార్గనిర్దేశం చేయడం, సమన్వయం చేయడం మరియు పర్యవేక్షించడంలో ప్రధాన పాత్ర పోషిస్తారు.

నైపుణ్యాలు మరియు సామర్థ్యాలు: సదరు వ్యక్తి దిగువ వాటిని కలిగి ఉండవలెను:
(a) వ్యవసాయ రంగంలో ఆమె/అతను ఉత్తమమైన శాస్త్రీయ విజయాన్ని పొందిన ఘనత కలిగి ఉండాలి.
(b) విజ్ఞానశాస్త్రాన్ని విజయవంతంగా నిర్వహించడం మరియు మేనేజ్‌మెంట్ మరియు ప్రధానంగా ఉన్నత స్థాయిలో వ్యవసాయ పరిశోధనల్లో రికార్డ్.
(c) ముఖ్యంగా వ్యవసాయ పరిశోధన రంగంలో విస్తృత శాస్త్రీయ దృక్పథంతో ఆధునికంగా ముందు చూపు కలిగి ఉండాలి.
(d) శాస్త్రవేత్తలు మరియు నిర్వాహకుల విశ్వాసాన్ని కమ్యూనికేట్ చేయడానికి మరియు ప్రేరేపించడానికి దృష్టి మరియు నిరూపితమైన నాయకత్వ లక్షణాలు.
(e) ప్రేరణ మరియు వినూత్న సామర్థ్యాలు.
(f) ప్రపంచ సమస్యలపై విస్తృత దృక్పథం మరియు అవగాహన.
(g) అంతర్జాతీయ ఆర్గనైజేషన్స్‌తో పరస్పర చర్య అనుభవం.

అర్హత:
వయోపరిమితి: 01 మార్చి 2025 నాటికి 57 సంవత్సరాలలోపు వారికి ప్రాధాన్యత.
విద్యార్హతలు మరియు అనుభవం:
(i) సదరు వ్యక్తి వ్యవసాయం లేదా అనుబంధ శాస్త్రాలలో డిగ్రి Ph.D. కలిగి ఉండాలి.
(ii) అతను వ్యవసాయ పరిశోధన/విద్యా రంగంలో కనీసం 25 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, అందులో రీసెర్చ్ మేనేజ్‌మెంట్ పొజిషన్‌లో కనీసం 5 సంవత్సరాలు అనుభవం ఉండాలి.
(iii) సదరు వ్యక్తి ప్రభుత్వం క్రింద ఉద్యోగం చేస్తున్నట్లయితే భారత ప్రభుత్వ లేదా తత్సమానంకు అడిషనల్ సెక్రటరీ పే స్కేల్‌లో ఉండాలి లేదా UGC పే స్కేల్స్‌లో యూనివర్సిటీ వైస్-చాన్సిలర్ స్కేల్ లేదా యూనివర్సిటీలో ఉద్యోగం చేస్తున్నట్లయితే దాని తత్సమాన పే స్కేల్‌లో ఉండాలి.

వేతనాలు: ఈ పోస్ట్‌కి భారత ప్రభుత్వ సెక్రటరీకి అనుమతించదగిన వేతనాలు మరియు ప్రోత్సాహకాలు మరియు అధికారాలు ఉంటాయి.

ఎంపిక విధానం: ఈ కార్యార్థం ఏర్పాటుచేయబడిన సర్చ్-కమ్-సెలక్షన్ కమిటీ యొక్క సిఫారసుపై కేంద్ర ప్రభుత్వంచే సదరు నియామకం ఉంటుంది. సదరు సర్చ్-కమ్-సెలక్షన్ కమిటీకి అవసరమైతే అర్హత మరియు ఇతర ప్రమాణాలను సముచితంగా సవరించడానికి మరియు పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోని ఉత్తమమైన అభ్యర్థులను పరిగణలోకి తీసుకునే హక్కును కలిగి ఉంది.

ముఖ్యమైన గమనిక:
1. దరఖాస్తుల/నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ: 17 ఫిబ్రవరి 2025
2. దరఖాస్తుల స్వీకరణకు చిరునామా: దరఖాస్తులను/నామినేషన్లను secy.icar@nic.inకు పంపవచ్చును. దరఖాస్తు/నామినేషన్‌ను Application/ Nomination for the post of secretary, DARE అని వ్రాసి మరియు గోప్యంగా మార్క్ చేసి సెక్రటరీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్, కృషి భవన్, న్యూఢిల్లీ-110 001కు అడ్రెస్ చేసి పోస్ట్ ద్వారా పంపవచ్చును.

ప్రొఫార్మ
సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ & ఎడ్యుకేషన్ (DARE)-కమ్- డైరెక్టర్ జనరల్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ICAR) ఉద్యోగం దరఖాస్తు
1. పేరు (పెద్ద అక్షరాల్లో) :
2. పుట్టిన తేది :
3. 01-03-2025 నాటికి వయస్సు :
4. దీనికి సంబంధించిన సర్వీస్: (ప్రభుత్వ సర్వెంట్స్ సందర్భంలో)
5. ప్రస్తుత పే మరియు పే స్కేల్:
6. చిరునామా :
7. (a) టెలిఫోన్ నెం.(ఆఫీస్/రెసిడెన్షియల్):
(b) మొబైల్ నెం.:
(c) ఇమెయిల్ ఐడి:
8. విద్యార్హతలు (రివర్స్ కాలక్రమానుసారం):

యూనివర్శిటీ పేరు	డిగ్రీ	ఉత్తీర్ణత సంవత్సరం	పొందిన మార్కుల డివిజన్/%	అకాడమిక్ డిస్టింక్షన్	సబ్జెక్ట్/ స్పెషలైజేషన్

9. అనుభవం వివరాలు మరియు పూర్తి సర్వీస్ వివరాలు (ప్రస్తుత పోస్ట్‌తో ప్రారంభించి రివర్స్ కాలక్రమానుసారం)

సంస్థ పేరు మరియు చిరునామా	డిజిగ్నేషన్ మరియు పే స్కేల్	సర్వీస్ వ్యవధి		పని స్వభావం/ అనుభవం
		నుండి	వరకు	

10. ఏదేని జాతీయ/అంతర్జాతీయ ఖ్యాతి కలిగిన జర్నల్స్‌లో అనులేఖనం మరియు సూచికతో కూడిన ప్రచురణలు:
11. అవార్డులు/సన్మానాలు, ఏవైనా ఉంటే:
12. క్రింది వాటిలో ప్రతిదానిపై సంక్షిప్త వ్రాతలు (గరిష్టంగా ఒక్కొక్కటి 500 పదాలు)
(a) సర్వీస్‌లో ఉన్న కాలంలో చేసిన ఐదు అసాధారణ సహకారాలు.
(b) గత రెండు సంవత్సరాల్లో రెండు గుర్తింపునిచ్చిన విజయాలు.
(c) DARE-కమ్-DG, ICAR సెక్రటరీగా పదవీకాలానికి విజన్.
తేది:
ప్రదేశం: (అభ్యర్థి సంతకం)
CBC 01302/11/0010/2425